వాయిదాపడిన ఎంఈడీ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో వాయిదా పడిన ఎంఈడీ పరీక్షా తేదీని ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన నేపథ్యంలో గత నెల 27న రాష్ట్రప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆ రోజు జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయి దా వేశారు. ఈ పరీక్షను తిరిగి ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్షా సమయం, పరీక్షా కేంద్రాలలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

దూరవిద్య డిగ్రీ సప్లమెంటరీ ప్రాక్టికల్ పరీక్షా తేదీలు

ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే సప్లమెంటరీ ప్రాక్టికల్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీబీఏ, తదితర కో ర్సుల అన్ని సంవత్సరాల సప్లమెంటరీ ఇంటర్నల్, ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 18 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలను దూరవిద్య కేంద్రంలోనే నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, బిలిబ్ఐఎస్సీ, బీసీజే, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ, ఎంకామ్ (ఐఎస్) తదితర కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్‌టైం చాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 5నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

సంక్రాంతి పండుగ నేపథ్యంలో నగరవాసులు ఊళ్లకు బయలుదేరారు. ఈక్రమంలో శనివారం ప్రయాణికులు పెద్ద ఎత్తున రావడంతో జూబ్లీబస్‌స్టేషన్ కిటకిటలాడింది. బస్టాండ్‌తోపాటు పరిసర ప్రాంతాలు రద్దీగా మారాయి.

ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ జనవరి 11: ఫుట్‌పాత్ వ్యాపారులకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోండా డివిజన్‌లోని మార్కెట్, 31 బస్టాప్, ఓల్డ్ జైల్‌ఖాన ప్రాంతాల్లోని ఫుట్‌పాత్ వ్యాపారులు, హాకర్స్ శనివారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మారేడ్‌పల్లిలోని కార్యాలయం వద్ద కలిసి తమ సమస్యలను వివరించారు. ఫుట్‌పాత్‌లపై చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకుంటూ కుటుం బాలను పోషించుకుంటున్నామని, అయితే.. ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులు కలిగిస్తున్నారంటూ ఆవేదనను వ్యక్తం చేశారు. సరైన వ్యాపారాలు లేక అవస్థలు పడుతున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు ఇబ్బందులకు గురిచేస్తే తమ కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని .. ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయవద్దని, ఎన్నో సంవత్సరాల నుంచి ఇదే వృత్తి చేసుకొని జీవనం సాగిస్తున్నారని చెప్పారు. సంక్రాంతి పండగ తర్వాత ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కారానికి సరైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

ఫుట్‌పాత్ వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంక్రాంతి సంబురాలు, ముగ్గుల పోటీలు

సీతాఫల్‌మండి డివిజన్, బీదల బస్తీ మైదానంలో మేకల కీర్తిహర్షకిరణ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపుగా100 మంది మహిళలు ఈ పోటీలో పాల్గొన్నారు. ఇందులో ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేసి వారితో పాటు పోటీలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, అంబాల రాజేశ్వరరావు, నరేశ్, సతీశ్ ముదిరాజ్, ముఠా గణేశ్ పాల్గొన్నారు. – సికింద్రాబాద్, జనవరి 11

బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో సంక్రాంతి సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దస్తులు ధరించి సంక్రాంతి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ కళాశాల డైరెక్టర్ విష్ణుప్రియ, ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – చిక్కడపల్లి, జనవరి11



బాగ్‌లింగంపల్లిలో చిల్డ్రన్ పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే

చిక్కడపల్లి, జనవరి 11 : పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే అనేక పార్కులను అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. రాంనగర్ డివిజన్‌లో బాగ్‌లింగంపల్లి మదర్ డైరీ పార్కులో పిల్లల ఆటల కోసం ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కును శనివారం స్థానిక కార్పొరేటర్ రవి చారి, యువ నాయకుడు ముఠా జయసింహతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిల్లలకు చదువుతో పాటు ఆట పాటలు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జయసింహా, బీఆర్ఎస్ స్థానిక డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, నాయకుడు బబ్లూ , పార్క్ అధ్యక్షుడు రాత్నాకర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, నాగభూషణం, రాజశేఖర్, రాజు, శైలజ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయం వద్ద రికగ్నైజ్‌డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరిస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ , అసోసియేషన్ సభ్యులు – బేగంపేట్

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

చిక్కడపల్లి, జనవరి 11 : బీఆర్ఎస్ పార్టీని డివిజన్‌లో మరింత పటిష్ట పరిచేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమా ర్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ క్యాంప్ కా ర్యాలయంలో శనివారం బూత్ కమిటీల స మావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.మాధవ్, పార్టీ నాయకుడు ముఠా నరేశ్, పున్న సత్యనారాయణ, పాశం రవి, శ్రీకాంత్, సుధాకర్, ముఠా శివసింహ, రవిశంకర్ గుప్తా, ప్రేమ్, బన్నీ, జహంగీర్, దేవయ్య, విఠల్, రాజ్‌కుమార్, హనుమంతు, గోవర్ధన్, యాదగిరి, స్వరూప, సుధ, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాకేశ్‌కుమార్

కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బాల్‌రాజ్ గౌడ్, రమణ, తదితరులు

చిక్కడపల్లి, జనవరి 11: కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం.వి.రమణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వృత్తిలో మరణించిన వారి కుటుంబాలకు, వికలాంగులైనవారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియాను సంవత్సరం నుంచి ఇవ్వడం లేదని, వెంటనే ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సమయంలో కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్న గౌడ్, గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్, సంఘం నాయకులు వెంకట నర్సయ్య, ఐలేన్ గౌడ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం.. మందుల పంపిణీ

ఉచిత వైద్య శిబిరంలో బీఆర్ఎస్ నాయకురాలు అనితాప్రభాకర్, తదితరులు

మారేడ్‌పల్లి, జనవరి 11: కంటోన్మెంట్‌లోని బాలంరాయ్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనహిత సేవా ట్రస్ట్ , శివశక్తి ఫౌండేషన్, భారత్ వికాస్ పరిషత్, కిమ్స్ ఫౌండేషన్ అండ్ రిసెర్చ్ సెంటర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో కిమ్స్ ఆసుపత్రి నుంచి వచ్చిన ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్ట్, పిడియాట్రిక్ వైద్యులు ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఆరోగ్య సలహాలు, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికబోర్డు సభ్యురాలు అనితా ప్రభాకర్, యూత్ నాయకుడు సాయి కిరణ్, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నర్సింహ మూర్తి, క్యాంప్ కో ఆర్డినేటర్ నర్సింగ్‌రావు, కిమ్స్ క్యాంప్ కో ఆర్డినేటర్ విక్రమ్, భారత్ వికాస్ పరిషత్ సేవా కన్వీనర్ సదాశివారెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విఠలేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకొని రెజిమెంటల్‌బజార్ లోని శ్రీ పాండు రంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ సత్యనారాయణ , నాయకులు అల్లాడి గౌరీశంకర్, నందికంటి రవి, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు. – మారేడ్‌పల్లి, జనవరి 11

వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామి నేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ (మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనిటిక్స్) మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 16 వరకు, బ్యాచిలర్ ఆఫ్ ఇంటీరియర్ డిజైన్ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 23 వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు మొదటి, మూడు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్స్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 24 వరకు, రూ.500 అపరాధ రుసుముతో 30 వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ ఫ్యాకల్టీలకు సంబంధించిన కేటగిరీ 2 కింద పీహెచ్‌డీ ప్రవేశాలకు ప్రవేశపరీక్ష నోటిఫికేషన్ విడుదల చేసినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ. పాండురంగారెడ్డి తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 24 నుంచి వచ్చే నెల 23 వరకు తమ పేర్లను నమోదు చేసుకుని దరఖాస్తులు దాఖలు చేయాలని సూచించారు. రూ.2000 అపరాధ రుసుముతో మార్చి 5వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

సైఫాబాద్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ అరవింద్

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ సైఫాబాద్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ అరవింద్ నియమితులయ్యారు. కెమిస్ట్రీ విభాగానికి చెందిన ఆయనకు ఈ మేరకు నియామక పత్రాన్ని ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ అందజేశారు. ఆయనను పలువురు అధికారులు,అధ్యాపకులుఅభినందించారు.



వడ్డె ఓబన్నకు ఘన నివాళి..

అడిక్‌మెట్ వడ్డెరబస్తీలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి సభ జరిగింది. అడిక్‌మెట్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, సాయికుమార్, ఎల్లయ్య, లక్ష్మీనారాయణ, పవన్‌కుమార్, రాంబాబు, గణేశ్, సాయిరామ్, సంజయ్‌కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, మాధవ్, రాజు, యూనిస్, అబ్బు, తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, జనవరి 11

సికింద్రాబాద్, జనవరి 11: గెరిల్ల యుద్ధాన్ని నడిపిన వీర యోధుడు వడ్డె ఓబన్న ఆశయ సాధన కోసం పనిచేస్తామని వడ్డెర సంఘం ప్రతినిధి గోగుల స్వామి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా శనివారం తుకారాంగేట్ రియో పాయింట్ చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. స్వాతంత్ర్య సమరయోధుడు, గెరిల్ల యుద్ధాన్ని నడిపిన వీర యోధుడన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శ్యామ్, గణేశ్, ఎల్లయ్య, సంతోశ్‌కుమార్, రాజేశ్, స్వామి, శ్రీను, శివకుమార్, వెంకటేశ్, యాదగిరి, రమేశ్, నర్సింహా, స్వామి, నాయకులు ఉదయ్‌యాదవ్, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు

ఐక్యత సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) ఐక్యత సభ వాల్‌పోస్టర్‌ను ఆ సంఘం జాతీయ నాయకురాలు ఝాన్సీ శనివారం విద్యానగర్‌లోరి మార్క్స్ భవన్‌లో ఆవిష్కరించారు. మంచిర్యాలలో ఈ నెల 24న ఐక్యత సభ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రేమలత, భారతి, అనురాధ, అనసూయ, కావేరి, పుష్ప, రాజమణి, రాణి, సంతోషి, సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, జనవరి 11

ఎలక్ట్రో హోమియోపతి ఆవిష్కర్త కౌంట్ సీజర్ మట్టే జయంతి

బన్సీలాల్‌పేట్, జనవరి 11 : తెలంగాణ ఎలక్ట్రో హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రో హోమియోపతి వైద్య విధానాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన డాక్టర్ కౌంట్ సీజర్ మట్టే 216వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భోలక్‌పూర్‌లోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.గంగాధర్ మాట్లాడుతూ.. అనేక దీర్ఘకాలిక వ్యాధులకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేని ఉత్తమ చికిత్స అందించడం ద్వారా 200 ఏండ్లుగా ఎలక్ట్రో హోమియోపతి వైద్యం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాశ్‌బాబు, పూర్వ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్‌రావు, డాక్టర్ ఈశ్వర్ కుమార్, సభ్యులు డాక్టర్ రబ్బాని, డాక్టర్ భరత్, డాక్టర్ సంగీత, డాక్టర్ మోహన్‌సింగ్, డాక్టర్ వేణుచారి, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ కౌంట్ సీజర్ మట్టే చిత్రపటానికి నివాళులర్పించిన వైద్యులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

కవాడిగూడ బీఆర్ఎస్ పరిశీలకుడు దీన్‌దయాళ్‌రెడ్డి

కవాడిగూడ, జనవరి 11: ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ పరిశీలకుడు దీన్‌దయాళ్‌రెడ్డి అన్నారు. డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దీన్‌దయాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలని సూచించారు. ఆచరణ సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చి ఏమీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన అంశాన్ని తెలియజెప్పాలన్నారు. పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు చిర్రాలనగర్ శ్రీహరి, రాజు యాదవ్, రాజశేఖర్, రాజేశ్, వల్లాల రవియాదవ్, కిషన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్

ఆరాంఘర్ ఫ్లైఓవర్‌కు శివశంకర్ పేరు పెట్టాలి

కవాడిగూడ, జనవరి 11 : ఆరాంఘర్ నుంచి జూపార్కు వరకు నూతనంగా ప్రారంభించిన ఫ్లైఓవర్‌కు మాజీ కేంద్రమంత్రి, మాజీ గవర్నర్ , దివంగత పుంజాల శివశంకర్ పేరు పెట్టాలని పీవీకే టీం సభ్యులు డిమాండ్ చేశారు. ఇందిరాపార్కు వద్ద టీం సభ్యులు విజయేందర్, రవికుమార్, సంతోశ్, మహేశ్‌లు విలేకరులతో మాట్లాడుతూ.. నూతనంగా ప్రారంభించిన ఆరాంఘర్ ఫ్లైఓవర్‌కు దివంగత ,మాజీ ప్రధాని మన్‌మోహన్ సింగ్ పేరు పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించగా ఎంఐఎం పార్టీ వ్యవస్థాపకులు సల్లాఉద్దీన్‌ఒవైసీ పేరు పెట్టాలని ఎంఐఎం నేతలు డిమాండ్ చేస్తున్నారని.. వీరిరువురి పేర్లు కాకుండా హుస్సేనిఆలంలో పుట్టి విద్యనభ్యసించి అడ్వకేట్‌గా జీవితం ఆరంభించి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రెండు రాష్ట్రాలకు గవర్నర్‌గా సేవలు అందించిన శివశంకర్ పేరునే పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు అభిషేక్ చారి, శివకుమార్ పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి కల్యాణం

బొల్లారం, జనవరి 11: కంటోన్మెంట్ ఆరో వార్డు నందమూరి నగర్ శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసంను పురస్కరించుకొని శనివారం శ్యామ్ గౌడ్, కొండలమ్మ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి, గోదా దేవిల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, జంపన ప్రతాప్ , బాబు రజినీ, జహంగీర్, ఉమాకాంత్, శ్రీనివాస్ యాదవ్, నరేశ్, శశిధర్ గౌడ్, జీతయ్య యాదవ్, రాజు, భక్తులు పాల్గొన్నారు.

ట్రస్మా నగర ప్రధాన కార్యదర్శిగా శివరామకృష్ణ

బన్సీలాల్‌పేట్, జనవరి 11 : తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) హైదరాబాద్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా భోలక్‌పూర్‌లోని ఎస్ఆర్‌కే విద్యా సంస్థల కరస్పాండెంట్ శివరామకృష్ణ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా వీరేంద్ర యాదవ్, కోశాధికారిగా సోహైల్‌లను నియమించారు.